ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

శామీర్‌పేట, డిసెంబర్ 14 : ఆధ్యాత్మిక చింతనతో మనశాంతి లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం, ఉద్దెమర్రి గ్రామంలోని శ్రీసాయిబాబా ఆలయంలో శనివారం నిర్వహించిన దత్తాత్రేయ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు అనురాధ రవీందర్‌రెడ్డి, జాము రవి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, మాజీ వార్డు సభ్యులు నవీన్, మధు, సురేశ్, సావుకారి, వెంకట్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరనగర్‌లో..

మల్లాపూర్ : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, వెంకటేశ్వరనగర్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్లను శాలువాలతో సత్కరించారు. సంస్థాన్ చైర్మన్ బండారి రాజిరెడ్డి, అధ్యక్షుడు నాదంచారి, సెక్రటరి రాజారావు, బేతి పాండు, కోశాధికారి పి. వీరభద్రరావు, టి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్ డివిజన్‌లో..

నేరేడ్‌మెట్ : గౌతంనగర్ డివిజన్ వాణినగర్‌లోని శ్రీ విజయ వినాయక దేవాలయంలో శనివారం దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, భజనలు నిర్వహించారు. దత్త పారాయణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పారాయణం చేశారు. దేవాలయ ఆవరణం భక్తులతో కిటకిటలాడింది. అలాగే.. ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వామివారికి 111 కిలోల పటిక బెల్లంతో ప్రత్యేక అలంకరణ చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, తులసీ వెంకట రమణా చార్యులు తెలిపారు.

ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి

పోచారం మున్సిపాలిటీ, కొర్రెముల గ్రామానికి చెందిన లబ్ధిదారునికి ఎమ్మెలే చామకూర మల్లారెడ్డి శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని జి.సత్యనారాయణకు రూ.45,500లను ప్రభుత్వం మంజూరు చేయగా ఆ చెక్కును ఎమ్మెల్యే.. తన నివాసంలో అందజేశారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన సేవలు అందుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బి.నాగార్జున, గ్రామస్తులు పాల్గొన్నారు – *ఘట్‌కేసర్, డిసెంబర్14*

బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నిహారికకు మంజూరైన రూ.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్కాజిగిరి, అల్వాల్‌లలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రైవేటు దవాఖానలకు దీటుగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, సతీశ్, జనార్దన్, చిన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు. – *మల్కాజిగిరి, డిసెంబర్ 14*

నాచారం క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

క్రీస్తు సందేశం లోకానికి మార్గం : ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్, డిసెంబర్ 14 : క్రీస్తు సందేశం లోకానికి మార్గమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాచారంలోని 28 చర్చీల ప్టాస్టర్స్ వైజయంతి టాకీస్ వద్ద ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి మానవుడిలో ప్రేమ, కరుణ , క్షమాగుణం పెంపొందాలన్నారు. శాంతియుత సమాజస్థాపనకు కృషి చేసి తన రక్తం నింపిన ధీశాలి ఏసు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సాయి జెన్‌శేఖర్, మేడల మల్లికార్జున్, మేక ముత్యం రెడ్డి, భూపాల్‌రెడ్డి, బుచ్చన్నగౌడ్, మారయ్య, పాస్టర్స్ శ్యామ్ సన్, విలియమ్ లాజరస్, రవి కాంత్, ప్రవీణ్‌జోసఫ్, నాగయ్య, భర్నబాస్ ప్రసాద్, మహేశ్ ఏలియా, పాల్ అభిషేక్, ఆశాజ్యోతి, పీటర్, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటాను..

రామంతాపూర్, డిసెంబర్ 14 : పబ్లిక్ స్కూల్‌లో పనిచేసే కార్మికులకు అండగా ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పబ్లిక్ స్కూల్‌లో పనిచేసే నాన్ స్టాఫ్ టీచింగ్ స్టాఫ్, డ్రైవర్స్, స్వీపర్లు, అటెండర్స్, తదితర కార్మికుల సమస్యలను యజమాన్యంతో మాట్లాడి మెరుగైన ఒప్పందం చేస్తామన్నారు. ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. యూనియన్ అధ్యక్షుడు మారయ్య , కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ, కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాసు, శ్రీనివాస్, డీపీఎస్ స్కూల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, నాయకులు నాగేశ్, రాందాస్, అశోక్, రజిత, స్వర్ణలత, నాగమణి, రామాంజనేయులు, రమేశ్, మారుతీరావు, యాకస్వామి, బాలనర్సింహ పాల్గొన్నారు.

బ్లాంకెట్స్ పంపిణీ..

రామంతాపూర్,డిసెంబర్ 14 : చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సేవలు అనిర్వచనీయమని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. శనివారం చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ట్రస్టీ పుష్పారెడ్డి ఆధ్వర్యంలో 100 మంది పేదలకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. పేదలకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. విద్య , వైద్యం విషయంలో చైల్డ్‌వికాస్ ఫౌండేషన్ పుష్పారెడ్డి పేదలకు విస్తృతమైన సేవలు అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు జగన్, కొండల్‌రెడ్డి, శ్యామ్, రాజు, అజయ్‌గుప్తా, చైల్డ్ వి కాస్ ఫౌండేషన్ సభ్యులు అలివేలు, మమత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో కూలీలు

కీసర, డిసెంబర్ 14: వ్యవసాయ పనులకు సంబంధించి తమ వద్ద కూలీలు అందుబాటులో ఉన్నారని భోగారం రైతు మహేశ్ తెలిపారు. వ్యవసాయ పనుల్లో భాగంగా వరం తీయుటకు, నారు మోయుటకు, నాటు వేసేందుకు, పొలాల్లో మందు చల్లుటకు తమ వద్ద కూలీలు ఉన్నారన్నారు. ఈ అవకాశాన్ని వివిధ గ్రామాల్లోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూలీల కోసం ఫోన్: 8106227721 ను సంప్రందించాలని కోరారు.

బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయండి

ఘట్‌కేసర్ పట్టణంలో బీఆర్‌ఎస్ మహిళా కౌన్సిలర్ల నిరాహార దీక్ష..సంఘీభావం తెలిపిన పలువురు

ఘట్‌కేసర్‌లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని దీక్ష చేస్తున్న మహిళా కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకురాళ్లకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 14: ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మాణం ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్‌తో బీఆర్‌ఎస్ మహిళా కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ మహిళా నాయకులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఘట్‌కేసర్ పట్టణంలో చేపట్టిన ఈ దీక్షలో బీఆర్‌ఎస్ మహిళా కౌన్సిలర్లు కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, చిలుగూరి హేమలత గోపాల్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ, బొట్టు అరుణ కృపానిధి, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు అండాలు రెడ్డి, సభ్యురాలు దేవరకొండ పద్మరాజా చారి, శ్రావణి రెడ్డి, సరిత, విజయలు కూర్చున్నారు. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్షలో ఎమ్మెల్సీ కోదండరాం పాల్గొని మాట్లాడుతూ.. 12 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేందుకు తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానన్నారు. బ్రిడ్జి నిర్మాణంతోపాటు స్థలాలు కోల్పోతున్న వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంక ట్‌రెడ్డి, బండారి ఆంజనేయులు, బేతాళ నర్సింగ్ రావు, మండల రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ సిరాజ్, జేఏసీ సభ్యులు కమలాకర్, ప్రమోద్ గుప్తా, నాగేశ్ గుప్తా, పల్లె విజయ్ గౌడ్, చిన్న శ్రీనివాస్‌గౌడ్, సామాజికవేత్త సందుపట్ల జీవన్ రెడ్డి, నాయకులు వేముల సంజీవ గౌడ్, రాధాకృష్ణా రెడ్డి, ఎం ఏ ఖలీల్, మురళీ గౌడ్, సంజీవ రెడ్డి, జహంగీర్ పాల్గొన్నారు.

అవుషాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 14: ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధి, అవుషాపూర్‌లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి.. మందులు పంపిణీ చేశారు. అవుషాపూర్ లోని సెయింట్ పాల్స్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో మలక్‌పేట్ యశోద దవాఖాన సౌజన్యంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి , తదితరులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. నాయకులు మచ్చేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్ సమస్యల పరిష్కారానికి కృషి

రామంతాపూర్,డిసెంబర్ 14 : ఉప్పల్ భగాయత్‌లోని లేవుట్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శనివారం భగాయత్‌లో వెల్ఫేర్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి నెలా రెండవ శనివారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, బంగ్లా శ్రీనివాస్‌రెడ్డి, శ్రీహరి, రవీందర్‌రెడ్డి, నరేంద్రచౌదరి, సాయికుమార్, శ్రీధర్‌రెడ్డి, రాజేందర్, నాయినిమధు, సూర్యగోపాల్, సుధాకర్‌రెడ్డి, సచిత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

శామీర్‌పేట, డిసెంబర్ 14 : విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో కూడిన మంచి అలవాట్లను అవలంభించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. తూంకుంటలోని శ్రీ విజ్ఞాన భారతీ హైస్కూల్‌లో శనివారం రైడ్ టూ సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మంచి అవకాశాలు కల్పిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి.. అర్హులైన 150 మంది కి హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సీఐలు శ్రీనాథ్, హనమంత్‌గౌడ్, శ్రీ విజ్ఞాన భారతీ హైస్కూల్ కరస్పాండెంట్ హనుమంత్‌రెడ్డి, రైడ్ టూ సేఫ్టీ సంస్థ నిర్వాహకులు రాజేశ్, ప్రిన్సిపాల్ జంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అదనపు గది నిర్మాణం

ఘట్‌కేసర్,డిసెంబర్14: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడకు చెందిన బి.మల్లారెడ్డి తల్లిదండ్రులు బి.నర్సమ్మ–సత్తిరెడ్డిల జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు అదనపు గదిని నిర్మించారు. రూ.8.5లక్షల సొంత డబ్బుతో నిర్మించిన ఈ గదిని శనివారం పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయురాలు డి.బాయి, ఘట్‌కేసర్ రైతు సొసైటీ మాజీ డైరెక్టర్ బి.సత్తిరెడ్డి,కౌన్సిలర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

పునరుద్ధరణ ఇంధన వనరులపై ప్రచారం

మేడ్చల్, డిసెంబర్ 14 : పునరుద్ధరణ ఇంధన వనరుల సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం మేడ్చల్‌లో ప్రచారం నిర్వహించారు. ప్రధాన కూడలిలో అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేశారు. కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్కో జిల్లా మేనేజర్ పవనచందు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పార్కుల్లో సుందరీకరణ పనులు చేపట్టండి

కాప్రా, డిసెంబర్ 14: కాప్రా డివిజన్ పరిధిలోని ఓయూటీ కాలనీ, సీఎస్‌నగర్, సాయిరాంనగర్ కాలనీల్లో సర్కిల్ ఇంజినీరింగ్, జలమండలి అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు శనివారం పర్యటించారు. ఓయూటీ కాలనీలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటిన అనంతరం మూడు భాగాలుగా ఉన్న పార్కులను థీమ్ పార్కుగా సుందరీకరణ చేసి అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ కోరారు. అనంతరం సీఎస్‌నగర్‌లో జరుగుతున్న పార్కు సుందరీకరణ పనులు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్ పనులను పరిశీలించారు. పార్కులో లాన్, గ్రీనరీ పనులు పూర్తిచేశాక ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయించాలని కార్పొరేటర్.. యూబీడీ వింగ్ మేనేజర్ లోకేశ్‌కు సూచించారు. సాయిరాంనగర్ 40ఫీట్ల రోడ్డులో యూజీడీ, సీసీరోడ్డు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీహెచ్‌ఎంసీ డీఈఈ బాలకృష్ణ, జలమండలి మేనేజర్ రోహిత్‌లను కోరారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ పోల్స్, లైట్ల కోసం చర్యలు తీసుకోవాలని స్థానికులు కార్పొరేటర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు పి.మల్లారెడ్డి , జి.సత్యనారాయణ, పవన్ పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కిచెన్ రూంను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఇంటలిజెన్స్ అధికారి శ్రీధర్

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

గురుకుల పాఠశాలల్లో కొత్త మెను ప్రారంభంలో జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు, అధికారులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 14: విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని డ్రగ్స్ కంట్రోల్ డెరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి అంకుషాపూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ఎదులాబాద్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూళ్లలో ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా జరిగిన సంబురాల్లో వారు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యత కలిగిన కార్పొరేట్ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో పది సంవత్సరాల క్రితం ప్రారంభం అయిన రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రభుత్వంపై నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్య భద్రత కల్పిస్తారని భావించే ఈ స్కూళ్లలో చేర్పించారని చెప్పారు. ఇప్పటి నుంచి హైజిన్ పౌష్టికాహారం, యూనిఫాం, షూస్, సాక్సులు, కాస్మోటిక్ చార్జీలు అందించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అందుకు అధ్యాపకులే బాధ్యులని చెప్పారు. అనంతరం పాఠశాలలోని కిచెన్, స్టోర్ రూంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, ఘట్‌కేసర్ తాసీల్దార్ రజినీ, ప్రిన్సిపాళ్లు రాము, రేణుక, వైస్ ప్రిన్సిపాల్ రాములు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్, కిష్టాపూర్‌లో..

మేడ్చల్ : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో ఉన్న సామాజిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం ప్రభుత్వం అమలు చేసిన నూతన మెనును ఇంటలిజెన్స్ అధికారి అధికారి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మెను అన్ని గురుకుల పాఠశాలల్లో అమలువుతుందన్నారు. మెను అమలుతో సరుకుల నిల్వ, వంటకాల తయారీలో ఆరోగ్యకర పరిస్థితుల ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వాతావరణశాఖ అధికారి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ లలిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

కీసర: వంట గదులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని చిన్నారి విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐఏఎస్ అధికారి మకరంద తెలిపారు. కీసర మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే బాలికల పాఠశాలను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి గురుకుల పాఠలలో ప్రభుత్వం డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వంపుగూడ ఎస్‌సీ హాస్టల్ పరిశీలన..

కాప్రా : కాప్రా డివిజన్, వంపుగూడలోని ప్రభుత్వ ఎస్‌సీ కాలేజీ బాయ్స్ హాస్టల్‌ను స్పెషలాఫీసర్ నాగిరెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి అక్కడ డైట్ ప్లాన్ అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకోసం వండిన ఆహారపదార్థాలను స్పెషల్ ఆఫీసర్, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, బృందం సభ్యులు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలుర వసతి గృహం తనిఖీ..

మల్లాపూర్ : మేడ్చల్ జిల్లా మల్లాపూర్‌లోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ..మున్సిపల్ కమిషనర్ రామలింగంతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం నూతన మెనును ఆవిష్కరించి.. వసతి గృహాల పరిసరాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వార్డెన్ రవీందర్, కార్పొరేటర్ కుంభం కిరణ్‌కుమార్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన ఉండాలి

శామీర్‌పేట : విద్యార్థులు మనస్సు పెట్టి చదువుకున్నప్పుడే ఉన్నత విద్యను అభ్యసించగలరని మల్కాజిగిరి డీసీపీ పద్మజా అన్నారు. తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో మెస్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషకాహారం విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ రూల్స్, మాదకద్రవ్యాలు, చెడు సావాసాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ బాధితులు.. సైబర్ క్రైమ్స్‌లో 1930 సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్‌తో కలిసి ఎంపీడీవో మమతాబాయి, శామీర్‌పేట ఎస్సీ హాస్టల్‌లో మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మంగతాయారు, ప్రిన్సిపాల్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శంగా తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు

తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్, హౌసింగ్ ముఖ్య కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్

చర్లపల్లి, డిసెంబర్ 14 : జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు ఇతర రాష్ట్రాల రెసిడెన్షియల్‌లకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్, హౌసింగ్ ముఖ్య కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్, కుషాయిగూడలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ కుత్బుల్లాపూర్ బ్రాంచిలో శనివారం జరిగిన కారక్రమానికి ఐఎఫ్‌ఎస్, అటవీ శాఖ జాయింట్ డైరెక్టర్ బుద్ధ ప్రవీణ, జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్, జిల్లా యువజన శాఖ అధికారి గోపాల్‌రావులతో కలిసి ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్సియల్ స్కూళ్లు మంచి ఫలితాలను సాధిస్తున్నాయని, వచ్చే మూడు సంవత్సరాల కాలంలో రెసిడెన్షియల్ స్కూల్స్ మరింత అభివృద్ధి సాధిస్తాయన్నారు. కాలేజీ, పాఠశాలల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయు లు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సునీతారాణి, ఉపాధ్యాయులు షేక్ షర్మిల, పల్లవి దేశ్‌పాండే, నవ్యశిల, దుర్గా, సావిత్రి, రాఘవి, అనిత, అనుషా, అర్చన, ఫయిమున్నీసా, అరుణ, దీపా, ఫాతిమా, సువర్ణ, కె.మమత, సైదమ్మ, సునీత, స్వాతి, షహనా, ప్రీతి, నీలం, పద్మ, సనాఫర్‌దాస్, అరవిందా, మమత, సంధ్య, శ్రీదేవి, ముజ్జిత్ పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ ఏఎంఓహెచ్‌గా మధుసూదన్‌రావు

కాప్రా, డిసెంబర్ 14: కాప్రా సర్కిల్‌కు కొత్త ఏఎంఓహెచ్‌గా పి.మధుసూదన్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వైద్య ఆరోగ్యశాఖ నుంచి జీహెచ్‌ఎంసీకి డిప్యూటేషన్‌పై బదిలీ అయిన మధుసూదన్‌రావును కాప్రా సర్కిల్ ఏఎంహెచ్‌గా జీహెచ్‌ఎంసీ కమిషనర్ నియమించారు. ఇప్పటి వరకు శానిటేషన్ విభాగం డీఈఈగా ఉన్న ప్రశాంత్‌ను జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజినీరింగ్ విభాగానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు.

22 నుంచి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

నేరేడ్‌మెట్, డిసెంబర్ 14: బ్యాడ్మింటన్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరి రమేశ్ పిల్లమర్రి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22నుంచి 24 వరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు 'శ్రీ పానిరావు కుంట మెమోరియల్' తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ అండర్ 15,17 టోర్నమెంట్ ..భాస్కర్‌బాబు ఎంఎల్‌ఆర్ ఐటీ బ్యాడ్మింటన్ అకాడమీలో జరగనున్నట్లు చెప్పారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఆర్‌టీ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న బ్యాడ్మింటన్ క్రీడాకారులు డిసెంబర్ 19 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. టోర్నమెంట్ వివరాల కోసం 9849909992ను సంప్రదించాలని తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

చర్లపల్లి, డిసెంబర్ 14 : ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చర్లపల్లి పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపర్తి గ్రామానికి చెందిన కౌతం యాకయ్య కుమారుడు కౌతం అనిల్(22) చర్లపల్లికి వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి ఆఫీసర్స్ కాలనీలో నివాసముంటున్నాడు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా అనిల్ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.